ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ.. భూసంస్కరణల అమలు

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక అసమానతలు తగ్గించి సామాజిక న్యాయం సాధించడానికి ప్రధాన సాధనం భూ సంస్కరణలు. జనవరి 1, 1975 నుంచి భూసంస్కరణల చట్టం అమల్లోకి వచ్చింది. భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండడం కోసం ఎన్ని రెగ్యులేషన్లు జారీ చేసినా.. వాటిని ఉల్లంఘించి గిరిజనుల భూములను గిరిజనేతరులు ఆక్రమించకుండా నివారించడం సాధ్యం కాలేదు. 2004లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భూ పంపిణీని ఒక మహోద్యమంగా చేపట్టింది. భూమి లేని కార్మికులకు పంపిణీ చేసిన భూమిలో వ్యవసాయ కార్యకలాపాలు చేపట్టకపోవడానికి ప్రధాన కారణం వారి వద్ద తగినన్ని ఆర్థిక వనరులు లేకపోవడమే. ప్రభుత్వం పలు చట్టాల ద్వారా భూసంస్కరణల సక్రమ అమలుకు ప్రయత్నించినప్పటికీ.. చట్టాల పట్ల ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం పెద్ద సమస్యగా పరిణమించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో భూసంస్కరణల అమలు ఏ విధంగా ఉండాలి అనే భావనతో ఈ సిలబస్‌ను రూపొందించారు.

పేపర్- III
విభాగం-2 యూనిట్-1 సిలబస్

- భూసంస్కరణల చారిత్రక నేపథ్యం
- ఎప్పటికప్పుడు శాసనాల్లో వస్తున్న మార్పులు – దశారీ వ్యవస్థ రద్దు
- కౌలుదారీ సంస్కరణలు
- ఆంధ్రప్రదేశ్‌లో భూకమతాల మీద గరిష్ట పరిమితులు
- ఆంధ్రప్రదేశ్‌లో భూసమస్యలు.

ఎక్స్‌పెక్టెడ్ ప్రశ్నలు

1. రాష్ట్ర అవతరణకు ముందు వివిధ ప్రాంతాల్లో ఉన్న భూస్వామ్య విధానాలను చర్చించి మధ్యవర్తుల తొలగింపు చట్టం ఆవశ్యకత వివరించండి?



జ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ముందు తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలోను, ఆంధ్ర ప్రాంతం మద్రాసు రాష్ట్రంలోను భాగంగా ఉండేవి. నిజాం పాలనలోని హైదరాబాద్ రాష్ట్రంలో జాగీర్దార్లు, ఇనామ్‌లు, సర్ఫేఖాస్, రైత్వారీ విధానం అమల్లో ఉండేది. రైత్వారీ విధానం కింద హైదరాబాద్ ప్రాంతంలో విస్తీర్ణం దృష్ట్యా 60 శాతం ప్రాంతంలో ప్రభుత్వ ప్రత్యక్ష పాలన ఉండేది. ఆంధ్ర ప్రాంతంలో కూడా ఇదే విధంగా జమిందారీ,ఇనామ్‌దారీ, రైత్వారీ పద్ధతులుండేవి. ఈ రెండు ప్రాంతాల్లోని భూస్వామ్య విధానాల వల్ల ఎక్కువగా లాభపడ్డది మధ్యవర్తులే.వ్యవసాయాభివృద్ధిలో భాగంగా మధ్యవర్తుల తొలగింపు చట్టం ఆవశ్యకత ఏర్పడింది.

☞ ఈ క్రమంలో ఈ రెండు ప్రాంతాల్లోని భూస్వామ్య విధానాల స్వభావాలు ఏ విధంగా ఉన్నాయి. తద్వారా ప్రభుత్వం, రైతులకు ఏ విధంగా నష్టం సంభవించిందో వివరించాలి. మధ్యవర్తుల తొలగింపు చట్టం నేపథ్యంలో వ్యవసాయాభి వృద్ధి ఎలా సాధ్యమవుతుందో వివరించాలి.

2. ఆంధ్రప్రదేశ్‌లో కౌలు సంస్కరణలను అమలు చేయాల్సిన ఆవశ్యకత?

జ. హైదరాబాద్ సంస్థానంలో షక్మీదారు, అసామీషక్మీ అనే రెండు రకాలైన కౌలుదారులు ఉండేవారు. ఈ సంస్థానంలో కౌలుదారీ చట్టం నమూనా ప్రకారం భూమిని ఆరేళ్లు సేద్యం చేసిన కౌలుదారులు రక్షిత కౌలుదార్లవుతారు. ఆంధ్ర ప్రాంతంలో అమల్లో ఉన్న భూస్వామ్య విధానాల వల్ల భూకేంద్రీకరణ జరిగింది. ఈ ప్రాంతంలో జిరాయితీ హక్కులున్న కౌలుదార్లు, ఏ హక్కులు లేని కౌలుదార్లు అనే రెండు రకాలైన కౌలుదార్లు ఉండేవారు. భూమి యాజమాన్యం సాంఘిక ప్రతిష్టకు చిహ్నంగా మారడం లాంటి పరిస్థితుల వల్ల కౌలుదార్లకు రక్షణ లేకపోయినప్పటికీ వ్యవసాయ రంగాన్ని ఆశ్రయించాల్సిన అవసరం ఏర్పడింది.

☞ ఈ క్రమంలో కౌలు సంస్కరణల్లో భాగంగా 'బాటకం నియంత్రణ', కౌలుభద్రత, కమతాలపై యాజమాన్య హక్కులు అనే అంశాలు సంస్కరణల ముందు కాలంలో ఎలా ఉండేవి, వాటి లోపాలను వివరించాలి. దీంతోపాటు ఈ మూడు అంశాలకు

సంబంధించి అమలుచేసిన విధానాలను వివరించడం సముచితం గా ఉంటుంది.

3. మిగులు భూములపంపిణీకి సంబంధించి రాష్ట్రంలో అమలు చేసిన భూసంస్కరణల చట్టాల్లోని లోపాలను వివరించండి?

జ. తెలంగాణ సాయుధ రైతాంగ తిరుగుబాటు ఉద్యమాల ఫలితంగా భూసంస్కరణలను అమలు చేయాల్సి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి విడత భూసంస్కరణల చట్టాన్ని 1961లో తీసుకువచ్చింది. కానీ ఈ చట్టం ఆశించిన ఫలితాలనివ్వకపోగా భూస్వాములు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా, రాజకీయంగా శక్తిమంతులు కావడానికి దోహదపడింది. 1973లో రెండో విడత భూసంస్కరణల చట్టం ద్వారా భూకమతాలపై గరిష్ట పరిమితి నిర్ణయించింది. దాంతోపాటు అవసరమైన మార్పులను కూడా చేసింది. భూసంస్కరణల చట్టం అమలు కోసం ప్రత్యేక ట్రిబ్యునళ్ల ను ఏర్పాటు చేసినప్పటికీ అధికార యంత్రాంగం ఉదాసీనత కారణంగా గరిష్ట పరిమితి అమలుకు నోచుకోలేదు. మిగులు భూమి పంపిణీ సక్రమంగా జరగనందువల్ల చిన్న, సన్నకారురైతు లు, గిరిజనుల్లో చోటు చేసుకున్న అసంతృప్తి వారు రైతాంగ గిరిజన ఉద్యమాల్లో పాలుపంచు కునేందుకు దోహదపడింది.

☞ ఈ క్రమంలో పైనవివరించిన రెండు చట్టాల అమల్లో మిగులు భూముల పంపిణీలో ఎదురైన అవరోధాలు వివరిస్తూ.. 2005 జనవరి 26వ తేదీన మొదటి విడతగా 1,55,217 ఎకరాలు, రెండో విడత 2005 ఆగస్ట్ 21న సుమారు 1,69,000 ఎకరాలు మూడో విడత 1,12,000 ఎకరాలు, నాలుగో విడత భూపంపిణీని వివరిస్తూ సమాధానం రాయాలి.

4. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల అమలు తీరును పరిశీలించండి?

జ. రాష్ట్రంలో భూ పంపిణీ సక్రమ అమలు కోసం తగిన సూచనలు చేయడం, సంబంధిత చట్టాలు వాటి నిబంధనల్లో తీసుకురావా ల్సిన మార్పులు, భూ పంపిణీలో ఎదురవుతు న్న అవరోధాలను తొలగించేందుకు చేపట్టాల్సిన చర్యలను సూచించే ఉద్దేశంతో కోనేరు రంగారావు కమిటీని ఏర్పాటు చేశారు. 2006వ సంవత్స రంలో ఈ కమిటీ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిం చింది. వివిధ చట్టాల నిబంధ నలకు అవసరమైన మార్పులను, సవరణలను ఈ కమిటీ సూచించింది. భూ పంపిణీ కార్యక్రమాల అమలు కోసం నిర్దిష్టమైన వ్యవధిని నిర్ణయించాలని కూడా సూచించింది.

5. భూ సంస్కరణల లక్ష్యాలను వివరించి వాటి సాధనలో పెద్దగా పురోగతి లేకపోవడానికి కారణాలను వివరించండి?

జ. చిన్న, సన్న కారు రైతులు, కౌలుదార్ల అభివృద్ధి కోసం భూమిని పునఃపంపిణీ చేయడమేకాక కౌలు పరిమాణం నిర్ణయించడం, కౌలుదారులకు భద్రత, వ్యవసాయ పరపతి పెంచడం, భూమి పన్నుల విధానాన్ని మెరుగుపరచడం, వ్యవసాయ విద్యాబోధన, సహకార సంస్థల పురోగతితో పాటు వ్యవసాయంలో సాంకేతిక మార్పులన్నీ భూసంస్కరణలకు సంబంధించినవేనని ఐక్యరాజ్య సమితి అభిప్రాయ పడింది.

☞ గ్రామీణప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడం, వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడం, స్థానిక సంస్థల ద్వారా సామాజిక న్యాయసాధనకు జరిగే కృషిలో సంబంధిత విధానాల్లో మార్పులు తీసుకురావడం, భూమి అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం వంటివి భూసంస్కరణల లక్షణాలుగా పేర్కొనవచ్చు. ఈ లక్ష్యాలక నుగుణంగా మధ్యవర్తుల తొలగింపు చట్టం, కౌలు సంస్కరణల చట్టం, భూకమతాలపై గరిష్ట పరిమితి చట్టం వంటి చట్టాలను మన దేశంలో తీసుకువచ్చారు.

☞ ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలకు సంబంధించి శాసనాలను అమలు చేశారు. కౌలుదార్లలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు కావడంతో వారికి కౌలుదారీ శాసనాల గురించి సరై న పరిజ్ఞానం లేదు. భూ రికార్డులు సక్రమంగా నిర్వహించ కపోవడం, పాలనా యంత్రాంగం ఉదాసీనత, కోర్టుల జోక్యం, భూసంస్కరణల అమ ల్లో లబ్ధిదారులకు పరపతి సౌకర్యాలు కొరవడటం వంటి సమ స్యలు భూసంస్కరణల ప్రగతికి అవరోధాలుగా పరిణమించాయి.

☞ ఈ క్రమంలో రాష్ట్రానికి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న గిరి జన భూముల పంపిణీ, చట్టాలకు సంబంధించి కౌలు దార్లలో అవగాహన లేకపోవడం, రాజకీయ సంకల్పం కొర వడటం వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తూ సమాధానం రాయడం సముచితం.

6. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సాంఘిక ప్రగతిలో భూసంస్కరణల పాత్రను వివరించండి?

జ. భూసంస్కరణలను సక్రమంగా అమలుచేస్తే ఆర్థిక అసమానతలు తగ్గి గ్రామీణ, పేద ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుంది. ప్రభుత్వం భూ సంస్కరణలకు సంబంధించి పలు శాసనాలు తీసుకువచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంత ప్రజల్లో పలు మార్పులు సంభవించాయి, భూ యాజమాన్య మార్పులు, కౌలుదారీ హక్కులు లభించాయి. గిరిజనుల సంక్షేమానికి సంబంధించి 'సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ'ను స్థాపించారు. ఆర్థికంగా చోటు చేసుకునే ప్రగతే సమాజంలో సాంఘిక ప్రగతికి దోహద పడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం భూ సంస్కరణల సక్రమ అమలుకు కృషి చేసినప్పటికీ 2004 వరకు వీటి అమల్లో పెద్ద పురోగతి లేదు. 2004 తర్వాత భూమిలేని వ్యవసాయ కార్మికులకు భూమి చెందాలని, భూమితో పాటు అభివృద్ధి సాధించేందుకు వీలుగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. మహిళా సాధికారత ధ్యేయంగా.. 1,50,000 ఎకరాల భూమికి సంబంధించి లక్ష మందికి పైగా మహిళలకు పట్టాలు పంపిణీ చేశారు.

☞ తదుపరి గ్రూప్-1 పరీక్షల్లో ఈ ప్రశ్న ప్రధానమైందిగా భావించ

వచ్చు. 2004 తర్వాత గ్రామీణ ప్రాంత ప్రజల ఆదాయాల్లో ప్రగతి ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. భూపంపిణీ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు భూ అభివృద్ధికి చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, రైతుల రుణాల మాఫీ, ఉత్పాదితాల సరఫరా వంటి చర్యలు వ్యవసాయ రంగంపై ఆధారపడిన ప్రజల ఆర్థిక సాంఘిక ప్రగతికి దోహదపడ తాయనే భావన తో సమాధానం రాయాలి.

ముఖ్యాంశాలు

- నిజాం పాలనలోని హైదరాబాద్ రాష్ట్రంలో జాగీర్దార్లు, ఇనామ్‌లు, సర్ఫేఖాస్, రైత్వారీ విధానం అమల్లో ఉండేది.
- హైదరాబాద్ సంస్థానంలో షక్మీదారు, అసామీషక్మీ అనే రెండు రకాలైన కౌలుదారులు ఉండేవారు.
- ఆంధ్ర ప్రాంతంలో జిరాయితీ హక్కులున్న కౌలుదార్లు, ఏ హక్కులు లేని కౌలుదార్లు అనే రెండు రకాలైన కౌలుదార్లు ఉండేవారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి విడత భూసంస్కరణల చట్టాన్ని 1961లో తీసుకువచ్చింది. 1973లో రెండో విడత భూసంస్కరణల చట్టం ద్వారా భూకమతాలపై గరిష్ట పరిమితిని నిర్ణయించింది.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2005 జనవరి 26వతేదీన మొదటి విడతగా 1,55,217 ఎకరాల భూమిని పంపిణీ చేసింది.